# పురాణాలు

1. హైందవ సంస్కృతి కల్పతరువుకు పురాణాలు ఎలాంటివి?
జ. పత్ర పుష్పాలు

2. ప్రాచీన కథ లేదా పూర్వ కథ అనే అర్థంతో పురాణ శబ్దం ఎందులో రూఢికెక్కింది?
జ. అధర్వణ వేదంలో

3. సంస్కృతంలో అష్టాదశ పురాణాలను ఎవరు రచించారని ప్రతీతి?
జ. వేద వ్యాసుడు

4. 'పురాణం పంచ లక్షణం' అన్నదెవరు?
జ. అమర సింహుడు

5. 'పురాభవమితి పురాణమ్' అని ఎందులో పేర్కొన్నారు?
జ. శబ్ద కల్పద్రుమంలో

6. 'పురాసినవమ్ పురాణమ్' అన్న నిర్వచనం ఏ గ్రంథంలోనిది?
జ. భవిష్యపురాణం

7. సర్గ, ప్రతిసర్గ, వంశం, మన్వంతరం, వంశాను చరితం అనే లక్షణాలు కలిగిన ప్రక్రియ?
జ. పురాణం

8. 'సర్గం' అనే పురాణ లక్షణానికి అర్థం ?
జ. బ్రహ్మాండ పుట్టు పూర్వోత్తరాలు

9. 'ప్రతి సర్గంనకు' మరో పేరు?
జ. విసర్గం

10. కల్పాంతాన జరిగే పునఃసృష్టిని తెలిపేది?
జ. ప్రతిసర్గ

11. దేవతల, దేవర్షుల, బ్రహ్మర్షుల గోత్రాల గురించి తెలిపేది?
జ. వంశం

12. వేర్వేరు మనువుల గురించి వివరించేది?
జ. మన్వంతరం

SAKSHI

13. సూర్య, చంద్ర వంశాల్లో జన్మించిన రాజుల చరిత్రను తెలిపేది?

జ. వంశాను చరితం

14. వేదాలు ప్రభుసమ్మితాలైతే పురాణాలేమౌతాయి?

జ. మిత్ర సమ్మితాలు

15. తెలుగులో వచ్చిన తొలి స్వతంత్ర పురాణం?

జ. బసవ పురాణం

16. బసవపురాణ కర్త?

జ. పాల్కురికి సోమనాథుడు

17. తెలుగులో దేశి పద్ధతిలో పాల్కురికి సోమన రచించిన తొలి పురాణం?

జ. బసవ పురాణం

18. సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన మొదట పురాణం?

జ. మార్కండేయ పురాణం

19. మార్కండేయ పురాణాన్ని ఆంధ్రీకరించిందెవరు?

జ. మారన

20. నంది మల్లయ, ఘంట సింగనలు రచించిన పురాణం?

జ. వరాహపురాణం

21. వెన్నెలకంటి సూరన రచించిన పురాణం?

జ. విష్ణుపురాణం

22. కామినేని మల్లారెడ్డి రచించిన పురాణం?

జ. పద్మపురాణం

23. త్రిపురనేని రామస్వామి రచించిన పురాణం?

జ. సూతపురాణం

SAKSHI